www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక - 69 బుధవారం 15 మే 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

## నలుగురు సామాన్యులు ప్రతిపాదించగా
## వారణాసిలో మోదీ నామినేషన్

- రిటర్నింగ్ అధికారి ఎదుట ప్రమాణం చేసి పత్రాల అందజేత
- ప్రతిపాదకుల్లో ప్రముఖ జ్యోతిష్యుడు పండిట్ గణేశ్వర్ శాస్త్రి
- మోదీతో కలసి కలెక్టర్ కార్యాలయంలోకి సీఎం యోగి
- అంతకుముందు గంగా నదిలో మోదీ పుణ్యస్నానం, గంగా సప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు



2లో.

## ఆరేడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులు

ఢిల్లీలో కుస్తీలు, గల్లీలో దోస్తీలుగా కాంగ్రెస్, బీజేపీ రాజకీయం కనిపిస్తోందని ఆగ్రహం

17 లోక్ సభ స్థానాలకు గాను దాదాపు ఆరేడు స్థానాల్లో కాంగ్రెస్ బలహీనమైన అభ్యర్థులను నిలబెట్టిందని వ్యాఖ్య


కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరిలలో డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందన్న కేటీఆర్



2లో.

## పెరిగిన పోలింగ్

ఎవరికి లాభం-ఎవరికి నష్టం
ప్రధాన పార్టీల నేతల్లో అంతర్మథనం




2లో.



## 9 నుంచి 13 సీట్లు గెలుస్తున్నాం

- తెలంగాణలో బీజేపీ వేవ్ లేదన్న రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ 9 నుంచి 13 సీట్లు గెలుస్తుందన్న ముఖ్యమంత్రి
- కాంగ్రెస్, బీజేపీలలోకి ఎమ్మెల్యేలు వెళితే
- బీఆర్ఎస్ ఉండదన్న రేవంత్ రెడ్డి
- ఫోన్ ట్యాపింగ్ కేసుపై అసెంబ్లీలో చర్చిస్తామని స్పష్టీకరణ
- రైతు రుణమాఫీకి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి
- త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ

2లో.

## పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికపై ప్రధాన పార్టీల దృష్టి

**ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న పార్టీలు**

**బరిలో 58 మంది అభ్యర్థులు**

**తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలి : సిఎం రేవంత్‌రెడ్డి**

**నేడు మూడు జిల్లాల బిఆర్ఎస్ నేతలతో కెటిఆర్ సమావేశం**

**మే 14 ప్రజావినికిడి:**
హైదరాబాద్ : రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు ముగిసిపోవడంతో ఇప్పుడు ప్రధాన పార్టీల దృష్టి పట్టభద్రుల ఎంఎల్‌సి ఉపఎన్నికపై పడింది. ఈనెల 27న జరగబోయే వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికపై ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. 2021 మార్చిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ స్థానానికి ఎంఎల్‌సిగా ఎన్నికయ్యారు. 2027 మార్చి వరకు ఆయన పదవీ కాలం ఉండగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. దాంతో డిసెంబర్ 9న తన ఎంఎల్‌సి పదవికి రాజీనామా చేశారు. పల్లా రాజీనామా చేయడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం కాగా, ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. జూన్ 5న ఓట్ల లెక్కింపు జరగనుంది. అదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు. ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు.

పట్టభద్రుల ఎంఎల్‌సి బరిలో మొత్తం 58 అభ్యర్థులు ఉండగా, కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్, బిజెపి నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిఆర్ఎస్ తరఫున ఏనుగుల రాకేశ్‌రెడ్డి పోటీలో ఉండగా స్వతంత్ర అభ్యర్థిగా నిరుద్యోగుల తరఫున పోరాటాలు నడిపిన అశోక్‌కుమార్ బరిలో నిలిచారు. స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ ప్రధాన పార్టీల మధ్యే




పోటీ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎంఎల్‌సి స్థానాన్ని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి పార్టీలు పట్టుదలతో ఉన్నాయి. ఈ నెల 27న పోలింగ్ ముగిసే వరకు పూర్తిగా అప్రమత్తంగా ఉంటూ వారితో ఓట్లు వేయించేలా ఆయా పార్టీల అధిష్టానం జాగ్రత్తలు తీసుకుంటోంది. వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో ఆయా పార్టీలకు ఉన్న బలాబలాలను అంచనా వేసుకుంటూ తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే నేతలు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని మూడు జిల్లాల పార్టీ నేతలకు సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. నల్లగొండ, -ఖమ్మం,- వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికపై సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. అందుబాటులో ఉన్న మూడు ఉమ్మడి జిల్లాల ముఖ్య నాయకులతో సిఎం సమావేశమయ్యారు. ఎంఎల్‌సి ఉప ఎన్నిక నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో దృష్టి సారించాలని ఆయా జిల్లా నేతలకు సిఎం సూచించారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 34 ఎంఎల్‌ఎ స్థానాలు ఉండగా అందులో 33 స్థానాల్లో కాంగ్రెస్ ఎంఎల్‌ఎలు ఉన్నారని, ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో కీలకంగా పనిచేసి ఎంఎల్‌సి స్థానాన్ని కైవసం చేసుకోవాలని సిఎం రేవంత్ వారికి సూచించారు.

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికపై నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల బిఆర్ఎస్ నాయకులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమావేశం కానున్నారు. తెలంగాణ భవన్‌లో ఉదయం 10.30 గంటలకు కెటిఆర్ ఆయా జిల్లాల నేతలకు సమావేశమై తమ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపునకు అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేయనున్నారు.

## పిఓకెలో నిరసనకారులపై కాల్పులు.. ముగ్గురి మృతి : ఆరుగురికి గాయాలు





**మే 14 ప్రజావినికిడి:**
ఇస్లామాబాద్: గోధుమ పిండి ధరలు, విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకం గా ప్రజా నిరసనలతో అట్టుడుకుతున్న పాక్ ఆక్రమిత కశ్మీరులో(పిఓకె) మంగళవారం పారామిలిటరీ రేంజర్లపై దాడి చేసిన నిరసనకారులపై భద్రతా దళాలు జరిపిన కాల్పులలో ముగ్గురు మరణించగా మరో ఆరుగురు గాయపడ్డారు. వివాదాస్పద ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం వచ్చిన పారామిలిటరీ రేంజర్లు ప్రాంతీయ రాజధాని ముజఫరాబాద్ నుంచి వెళ్లిపోతుండగా వారిపై దాడి జరిగినట్లు ది డాన్ వార్తాపత్రిక తెలిపింది. ఖైబర్ పఖ్తూన్‌క్వా సరిహద్దులోని బ్రార్‌కోట్ గ్రామం మీదుగా వెళ్లకుండా ముజఫరాబాద్ సరిహద్దులోని కోహలా మీదుగా నిష్క్రమిస్తున్న రేంజర్లకు చెందిన 19 వాహనాల కాన్వాయ్‌పై నిరసనకారులు దాడి జరిపినట్లు పత్రిక తెలిపింది. నక్క గ్రామం వద్ద కాన్వాయ్‌పై రాళ్ల దాడి జరగగా రేంజర్లు బాష్పవాయు గోళాలు, కాల్పులతో సమాధానమిచ్చారని పత్రిక పేర్కొంది. ముజఫరాబాద్ -బ్రార్‌కోట్ రోడ్డుపైన రేంజర్లకు చెందిన మూడు వాహనాలకు నిరసనకారులు నిప్పుపెట్టినట్లు మీడియా వార్తలు తెలిపాయి.

# పెరిగిన పోలింగ్ శాతం

## ఎవరికి లాభం-ఎవరికి నష్టం ప్రధాన పార్టీల నేతల్లో అంతర్మథనం

**మే 14 ప్రజావినికిడి:** హైదరాబాద్ :
రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించడమే లక్ష్యంగా మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ బిజెపి, రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్, రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గతంతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెరిగింది. 2019 లోక్ సభ ఎన్నికల్లో 62.77 శాతం పోలింగ్ నమోదు కాగా,ఈ సారి 66.3 శాతం పోలింగ్ నమోదయ్యింది.
సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల వరకు 9.51 శాతం మంది ఓట్లు వేశారు. ఆ తర్వాత పలు ప్రాంతాల్లో పుంజుకొని 11 గంటలకు పోలింగ్ శాతం 24.31 శాతానికి చేరుకుంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు 40.38 శాతం పోలింగ్ పెరిగింది. ఇలా క్రమంగా పెరుగుతూ మధ్యాహ్నం 3 గంటల వరకు 52.34 శాతానికి, సాయంత్రం 5 గంటలకు 61.16 శాతానికి పెరిగింది. సాయంత్రం 6 గంటల తర్వాత కూడా ఓటర్లు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
ఈ సారి ఇంటి నుంచి ఓట్లు వేసిన వారు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న వారితో కలిపి తుది ఓటింగ్ శాతం 66.3గా నమోదయ్యింది. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే పోలింగ్ శాతం తగ్గడం, గత లోక్‌సభ పోల్చుకుంటే పెరగడం ఎవరికి లాభం చేస్తుంది..? ఎవరికి నష్టం చేస్తుందో అని ఆయా




పార్టీల నేతలు అంతర్మథనం చెందుతున్నారు. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 71.34 శాతం పోలింగ్ నమోదు కాగా.. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 62.77 శాతం పోలింగ్ నమోదైంది. గత పార్లమెంట్ ఎన్నికలతో పోల్చుకుంటే పెరిగిన పోలింగ్ శాతం తమకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుస్తుందని అన్ని పార్టీలు ఆరా తీస్తున్నాయి.రాష్ట్రంలో లోక్‌సభ నియోజకవర్గాల వారీగా భువనగిరిలో అత్యధికంగా 76.47 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా ఎప్పటిలాగే హైదరాబాద్‌లో తక్కువ ఓటింగ్ నమోదైంది. నగరంలో 46.08 శాతం పోలింగ్ నమోదైంది. రెండు స్థానాలు మినహా మిగిలిన అన్ని సెగ్మెంట్లలో 2019 పార్లమెంట్ ఎన్నికల కంటే ఎక్కువగా పోలింగ్ శాతం నమోదైంది. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టామని, అందుకే తమకు అనుకూలంగా పోలింగ్ నమోదైందని కాంగ్రెస్ నాయకులు ధీమాతో ఉండగా, కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని భావించి ప్రజలు తమకు అనుకూలంగా ఓటు వేశారని, అందుకే పెద్ద సంఖ్యలో పోలింగ్ జరిగిందని బిజెపి ధీమా వ్యక్తం చేస్తున్నది. తమ పాలనలో కరెంట్ కష్టాలు, సాగు, తాగు నీరుకు ఇబ్బందులు లేవని, కానీ, కాంగ్రెస్ ఆరు నెలల పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందుకే తమకు అనుకూలంగా ఓటింగ్ జరిగిందని బిఆర్ఎస్ నాయకులు అంచనా వేస్తున్నారు.

# విదేశాలకు వెళ్లేందుకు సీఎం జగన్ కు సీబీఐ కోర్టు అనుమతి

**మే 14 ప్రజావినికిడి:**



ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు కోర్టు పచ్చజెండా ఊపింది. కుటుంబ సభ్యులతో కలిసి బ్రిటన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ దేశాల్లో పర్యటించేందుకు సీఎం జగన్ చేసుకున్న విజ్ఞాపనను నాంపల్లి సీబీఐ కోర్టు మన్నించింది. ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు అనుమతించింది. విదేశీ పర్యటనకు అనుమతి కోరుతూ సీఎం జగన్ కొన్ని రోజుల కిందటే సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ నిబంధనలు సడలించాలని కోర్టును కోరారు. అయితే, అక్రమాస్తుల కేసులో విచారణ కొనసాగుతోందని, జగన్ ప్రధాన నిందితుడిగా ఉన్నారని, ఆయనకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ వాదించింది. జగన్ పిటిషన్ పై నేడు విచారణ కొనసాగించిన సీబీఐ కోర్టు... జగన్ కు అనుకూలంగా తీర్పునిచ్చింది.

# ఏపీలో 81 శాతం పోలింగ్ నమోదవుతుందని భావిస్తున్నాం

## : సీఈవో ముఖేశ్ కుమార్ మీనా

**మే 14 ప్రజావినికిడి:**




ఏపీలో మునుపెన్నడూ చూడని రీతిలో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు భారీగా తరలి వచ్చారు. దాంతో నిన్న సాయంత్రం 5 గంటల సమయానికే 68 శాతం పోలింగ్ నమోదైంది. ఈ నేపథ్యంలో, కొన్ని పోలింగ్ స్టేషన్లలో అర్ధరాత్రి వరకు కూడా ఓటింగ్ జరగడంతో పోలింగ్ శాతం పెరిగింది. దీనిపై ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా స్పష్టత నిచ్చారు. రాష్ట్రంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 2 గంటల వరకు కూడా పోలింగ్ జరిగిందని వెల్లడించారు. పూర్తి పోలింగ్ శాతం వివరాలు ఇవాళ అందుతాయని చెప్పారు. 2019 ఎన్నికల్లో పోలింగ్ బూత్ ల ద్వారా 79.2 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. 0.6 శాతం పోస్టల్ బ్యాలెట్ తో కలిపి 79.8 శాతం పోలింగ్ నమోదైందని వివరించారు. ఈసారి ఎన్నికల్లో రాత్రి 12 గంటల వరకు 78.25 శాతం ఓటింగ్ నమోదైందని మీనా వివరించారు. 1.2 శాతం పోస్టల్ బ్యాలెట్ తో కలిపి 79.4 శాతం పోలింగ్ నమోదైనట్టు స్పష్టం చేశారు. అన్ని పోలింగ్ బూత్ ల నుంచి వచ్చే వివరాలు పరిశీలిస్తే, తమ అంచనా ప్రకారం 81 శాతం పోలింగ్ నమోదు కావొచ్చని అన్నారు.

# మద్యం పాలసీ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు


**మే 14 ప్రజావినికిడి:**



మద్యం పాలసీ కేసులో తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం మంగళవారం పొడిగించింది. మే 20వ తేదీ వరకు ఆమె రిమాండ్‌ను పొడిగించింది. ఈడీ అధికారులు కవితను వర్చువల్‌గా కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసుకు సంబంధించి 8 వేల పేజీల సప్లిమెంటరీ ఛార్జిషీటును దాఖలు చేశారు. దీంతో ఆమె రిమాండును పొడిగించింది. ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోవడంపై మే 20న విచారణ జరగనుంది. ఈడీ కేసులో నేటితో ఆమె జ్యుడీషియల్ రిమాండ్ ముగిసింది. మద్యం పాలసీ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని... కాబట్టి ఆమె రిమాండ్‌ను పొడిగించాలని ఈడీ కోర్టుకు విజ్ఞప్తి చేసింది.

# చంద్రబాబు విజయాన్ని కాంక్షిస్తూ

## హైదరాబాద్ లో నాలుక కోసుకున్న వ్యక్తి



**మే 14 ప్రజావినికిడి:**
ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు విజయాన్ని కాంక్షిస్తూ హైదరాబాద్‌లో ఓ వ్యక్తి బ్లేడుతో నాలుకను తెగ్గోసుకునే ప్రయత్నం చేశాడు. పశ్చిమ గోదావరికి చెందిన చెవల మహేశ్ శ్రీనగర్ కాలనీలో ఉంటున్నాడు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా తిరిగి చూడాలని కోరుకునేవాడు. ఈ క్రమంలో స్థానిక వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం బ్లేడుతో నాలుక కోసుకున్నాడు. సమాచారం అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మహేశ్‌ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.
ఈ సందర్భంగా నారా లోకేశ్, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుతూ మహేశ్ రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో టీడీపీ–బీజేపీ–జనసేన కూటమి 100 నుంచి 145 సీట్లలో గెలవాలని ఆకాంక్షించాడు. కాగా, జగన్ ఏపీ ముఖ్యమంత్రి కావాలంటూ గతంలోనూ మహేశ్ ఇలాంటి పనే చేసినట్టు పోలీసులు తెలిపారు.

# వారణాసిలో మోదీ నామినేషన్

**మే 14 ప్రజావినికిడి:**
లోక్ సభ ఎన్నికల్లో మంగళవారం కీలక ఘట్టం ఆవిష్కృతం అయింది. పుష్యా నక్షత్రం, గంగా సప్తమి కలసి వచ్చిన సుముహూర్తాన ప్రధాని మోదీ వారణాసి నుంచి వరుసగా మూడోసారి నామినేషన్ వేశారు. పండితులు నిర్ణయించిన ముహూర్త సమయం ఉదయం 11:40 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కాన్వాయ్ లో వచ్చిన మోదీ.. కారు దిగి నడుచుకుంటూ ఒక్కరే లోపలికి వెళ్లారు. అప్పటికే ఆ కార్యాలయంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు.
మోదీ పేరును నాలుగు కులాలకు చెందిన సామాన్యులు ప్రతిపాదించారు. వారిలో ఇద్దరు ఓబీసీలు, ఒక దళితుడు ఉన్నారు. ప్రతిపాదకుల్లో మరొకరైన ప్రముఖ జ్యోతిష్యుడు, అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠకు ముహూర్తాన్ని నిర్ణయించిన పండిట్ గణేశ్వర్ శాస్త్రి ఈ పత్రాలపై తొలి సంతకం చేశారు. తన నామినేషన్ పత్రాల్లో పేర్కొన్న వివరాలన్నీ నిజమైనవేనంటూ మోదీ రాజ్యాంగంపై ప్రమాణం చేసి ప్రమాణపత్రాన్ని చదివి వినిపించారు. ఆపై ఆ పత్రాలను రిటర్నింగ్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.
అంతకుముందు గంగా నదిలో పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోదీ ముందుగా దశాశ్వమేథ ఘాట్ లో గాంగా నదికి పూజలు చేశారు. అనంతరం నమో ఘాట్ కు చేరుకొని అక్కడ కూడా పూజలు నిర్వహించారు. ఆ తర్వాత కాల భైరవ ఆలయంలో పూజలు చేపట్టి అక్కడి నుంచి కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.
తన నామినేషన్ దాఖలుకు ముందు మోదీ సోషల్ మీడియాలో ఓ భావోద్వేగ వీడియోను పంచుకున్నారు. వారణాసితో తనకున్న అనుబంధాన్ని ఆ వీడియోలో తెలియజేశారు. 2014 నుంచి వారణాసి నియోజకవర్గంతో తనకు ఏర్పడిన అనుబంధాన్ని, జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.
'2014లో నేను కాశీకి వచ్చినప్పుడు.. గంగమ్మ నన్ను ఒడిలోకి తీసుకుంది. ఒక తల్లి తన బిడ్డను ఎలా అక్కున చేర్చుకుంటుందో గత పదేళ్ల కాలంలో నన్ను కాశీ అలా స్వీకరించింది. తల్లితో బిడ్డకు ఉండే బంధం నాకు ఈ నగరంతో ఏర్పడింది. ఇది మాటల్లో వర్ణించలేని అనుభూతి' అంటూ మోదీ చెమర్చిన కళ్లతో చెప్పారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఆశీర్వాదం ఉండాలని, అది తనకు ఇకపైనా కొనసాగుతుందన్నారు.

# 9 నుంచి 13 సీట్లు గెలుస్తున్నాం

**మే 14 ప్రజావినికిడి:**
%విద్యుత్ శాఖలో కొందరు కావాలనే పవర్ కట్ చేస్తున్నారని... అందుకే కొన్నిచోట్ల విద్యుత్ కోతలొస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కొందరితో ఇలాంటి తలతిక్క పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఆయన హైదరాబాద్‌లో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీ వేవ్ ఏమీ లేదని... తాము 9 నుంచి 13 లోక్ సభ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆరేడు స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్లు కూడా దక్కవన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవని... ఆత్మహత్యలే ఉంటాయని... అందుకు బీఆర్ఎస్ నిదర్శనమన్నారు. తమకు బీజేపీతో మాత్రమే పోటీ అన్నారు. జాతీయస్థాయిలో బీజేపీకి పూర్తి మెజార్టీ రాదని జోస్యం చెప్పారు.మెదక్ లోక్ సభ స్థానంలో బీజేపీ మూడో స్థానానికి పడిపోతుందని పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లో గతంలో కంటే మెరుగైన పోలింగ్ నమోదయిందన్నారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి కనీసం 20వేల మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు పూర్తిగా బీజేపీ కోసం పని చేశాయని ఆరోపించారు. రానున్న పదేళ్లు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలలోకి ఎమ్మెల్యేలు వెళితే బీఆర్ఎస్ పార్టీ ఉండదన్నారు. ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఇస్తామన్నారు.రిటైర్డ్ ఉద్యోగులపై కేబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు ప్రభాకర రావు ఎవరో తనకు తెలియదని కేసీఆర్ అంటున్నారని... కానీ ఈ కేసులో ఆయన ఉన్నట్లు కూడా తనకు తెలియదని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై అసెంబ్లీలో చర్చిస్తామని వెల్లడించారు. రేసింగ్ కేసులో నిధుల గోల్ మాల్‌పై విచారణ జరుగుతోందన్నారు. ఆకస్మిక తనిఖీలు, పర్యటనలు ఉంటాయని తెలిపారు. మూసీ నదిని ఆదాయవనరుగా మారుస్తామన్నారు.త్వరలో బ్యాంకర్లతో సమావేశమవుతామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీపై చర్యలు చేపడతామన్నారు. రైతుల రుణాల మాఫీ కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఎన్నికలు ముగియగానే రేపటి నుంచి పాలనపై దృష్టి సారిస్తామన్నారు. హామీల అమలుపై సమీక్ష చేస్తామన్నారు. రైతు రుణమాఫీ, గిట్టుబాటు ధర, విద్యా శాఖపై దృష్టి పెడతామన్నారు. ధరణిపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని రేషన్ షాపుల్లో అందించే ఆలోచన చేస్తున్నామన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు.

# ఆరేడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులు



**మే 14 ప్రజావినికిడి:**
కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ ఎవరో తెలియదని, సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి చివరి పది రోజుల వరకు కనీసం ప్రచారం చేయలేదని, మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి ఆ ప్రాంతం వారికి సుపరిచితులు కాదన్నారు. నిజామాబాద్ అభ్యర్థి జీవన్ రెడ్డి సీనియర్ నాయకుడే అయినప్పటికీ ఆయనను ఒత్తిడి చేసి పోటీ చేయించారని విమర్శించారు. జీవన్ రెడ్డి కరీంనగర్ నుంచి పోటీ చేయాలనుకుంటే, ఆయనకు ఇష్టంలేని సీటు ఇచ్చారన్నారు.ఆరేడు లోక్ సభ నియోజకవర్గాల్లో డమ్మీ అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా బీజేపీ వారిని గెలిపించేందుకు కిషన్ రెడ్డి కంటే సీఎం రేవంత్ రెడ్డి ఎక్కువగా కష్టపడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. బీజేపీ, కాంగ్రెస్ రాజకీయం చూస్తుంటే ఢిల్లీలో కుస్తీలు, గల్లీలో దోస్తీలు కడుతున్నాయన్నారు. 17 లోక్ సభ స్థానాలకు గాను దాదాపు ఆరేడు స్థానాల్లో కాంగ్రెస్ బలహీనమైన... డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందన్నారు. కరీంనగర్, నిజమాబాద్, సికింద్రాబాద్ సహా వివిధ నియోజకవర్గాల్లో డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందన్నారు.

# నాలుగు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు



**మే 14 ప్రజావినికిడి:**
తెలంగాణలోని కొన్ని జిల్లాలలో రాగల మూడు రోజులలో తేలికపాటు నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మంగళ, బుధవారాలు కొన్ని జిల్లాల్లో గంటకు 30 కిలో మీటర్ల నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని... ఉరుములు, మెరుపులతో వర్షం కురువవచ్చునని తెలిపింది. గురువారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 కిలో మీటర్ల నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని పేర్కొంది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు నిజామాబాద్‌లో వర్షాలు కురువవచ్చునని పేర్కొంది. సిద్దిపేట, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.

శుక్రవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో, శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# కిక్కిరిసిపోయిన హైదరాబాద్ మెట్రో..


**మే 14 ప్రజావినికిడి:** ఏపీలో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లిన వారు తిరిగి నగరానికి వస్తున్నారు. నిన్న ఓటు వేసిన వెంటనే కొందరు, నేడు మరికొందరు తిరుగుముఖం పట్టారు. దీంతో విజయవాడ వైపు నుంచి హైదరాబాద్‌కు దారితీసే రహదారులు కిక్కిరిసిపోయాయి. చాలాచోట్ల కిలోమీటర్ల కొద్దీ వాహనాల బారులు కనిపించాయి. హైదరాబాద్ శివారుకు చేరుకున్న ప్రజలు అక్కడి నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రోను ఆశ్రయిస్తుండడంతో రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. మెట్రో ప్రాంగణాలు ప్రయాణికులతో రద్దీగా మారాయి. ముఖ్యంగా విజయవాడ వైపు నుంచి వచ్చే ప్రయాణికులు ఎల్బీనగర్ వద్ద దిగి మెట్రో ఎక్కేస్తుండడంతో ఎల్బీనగర్–మియాపూర్ రూట్ ఒక్కసారిగా రద్దీగా మారింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ ఉదయం అరగంట ముందే అంటే 5.30 గంటలకే మెట్రో సేవలు ప్రారంభమయ్యాయి. అంతేకాదు, ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని నేడు అదనపు ట్రిప్పులు నడిపాలని మెట్రో నిర్ణయించినట్టు తెలిసింది.

# శ్రీ భగీరథ మహర్షుల జయంతి వేడుకలు



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): సగరుల కులదైవం శ్రీ భగీరథ మహర్షుల వారి జయంతి సందర్భంగా ఈ రోజు చంపాపేట డివిజన్ పరిధిలోని దుర్గ నగర్ కాలనీ నందు ఎల్.బి.నగర్ సగర సంఘ కార్యాలయంలో శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా వారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు బల్గురి అమరేందర్ సాగర్,కార్యదర్శి ముత్యాల వెంకటేష్ సాగర్, సంగం పెద్దలు కొలుగురి భాస్కర్ సాగర్,బల్గురి యాదయ్య సాగర్,ముత్యాల భాస్కర్ సాగర్,కొలుగురి విక్రమ్ సాగర్, సదుపట్ల గోవింద్ సాగర్,బల్గురి నర్సింహా సాగర్,కొలుగురి రమేష్ సాగర్,ముత్యాల కృష్ణ సాగర్, ముత్యాల మధు సాగర్,కొలుగురి సురేందర్ సాగర్,ముత్యాల సురేష్ సాగర్,బల్గురి యాదగిరి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భగీరథ మహర్షుల జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
సగరుల కులదైవం శ్రీ భగీరథ మహర్షుల వారి జయంతి సందర్భంగా మంగళవారం రోజు సగరుల సంఘ సభ్యుల కోరిక మేరకు ఆటో నగర్ హరిణ వనస్థలి పార్కు నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సీనియర్ భారస పార్టీ నాయకులు భాస్కర్ సాగర్ గార్లు హాజరయ్యారు.దానిలో బాగంగా శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సగర సంఘ సభ్యులు లక్ష్మీ నారాయణ,శ్రీను, రాఘవ, నాగరాజు, చిన్న,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మోదీ ప్రధాని

## బిజెపి నేత కేశబోయిన శ్రీధర్



ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):
ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఒక్కరికీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలుపు ఖాయమని పేర్కోన్నారు. వరుసగా మూడోసారి కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని కేశబోయిన శ్రీధర్ స్పష్టం చేశారు.

# టాపర్ అనురాగ్ షలోమ్ కి పలువురి అభినందనలు.



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
నాగోల్ కి చెందిన హైకోర్టు న్యాయవాది మిద్దె అరుణ్ కుమార్ తనయుడు అనురాగ్ షలోమ్ ఇటీవల ప్రకటించిన పదవ తరగతి సిబిఎసి ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఉప్పల్ లో 486 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచాడు.ఈ సందర్భంగా విద్యార్థి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని విద్యార్థిని స్కూల్ యాజమాన్యం, సిబ్బంది పలువురు ప్రముఖులు అభినందించారు.

# ఇండోనేపాల్ అంతర్జాతీయ అవార్డ్స్ ఫంక్షన్ అతిధిగా సినీ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య..






ప్రజావినికిడి,(హైదరాబాద్):
వచ్చే నెల జూన్ 9వ తేదీన నేపాల్ లో గల జనక్ పూర్ ధామ్ లో జరగనున్న ప్రతిష్టాత్మక ఇండోనేపాల్ అంతర్జాతీయ అవార్డుల ప్రధాన ఉత్సవానికి గౌరవ అతిథిగా నిత్య ప్రయోగశిలి విలక్షణ దర్శకుడు డాక్టర్ పి సి ఆదిత్యను ఆహ్వానించారు బీహార్ కు చెందిన నీరజ్ గ్రీన్ ఇండియా పరివార్ ఫౌండేషన్ అధినేత నీరజ్ గుప్తా ఆదిత్య కు ఆహ్వాన పత్రం పంపించారు దక్షిణ భారత సినీ రంగంలో పలు ప్రయోగాత్మక సందేశాత్మక చలనచిత్రాలను రూపొందించి ప్రఖ్యాతిగాంచిన దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య మేము నిర్వహిస్తున్నటువంటి ఈ అంతర్జాతీయ అవార్డుల ఫంక్షన్లో గౌరవ అతిథిగా పాల్గొనడం ప్రత్యేకత సంతరించుకుంటుందని నీరజ్ గుప్తా అన్నారు ఈ సందర్భంగా దర్శకుడు పిసి ఆదిత్య స్పందిస్తూ తన గతంలో సినీ షూటింగ్ నిమిత్తం నేపాల్ దేశంలో వారి లొకేషన్స్ సందర్శించారని ఈసారి గౌరవ అతిథిగా గ్రీన్ ఇండియా ఫౌండేషన్ నిర్వహించే అంతర్జాతీయ అవార్డుల ప్రధానోత్సవం లో పాల్గొనడం తెలుగు దర్శకుడుగా గర్వంగా ఉందన్నారు దీంతోపాటు ఎలక్షన్ కదా సినిమా షూటింగ్ నేపాల్ లో గల అందమైన ప్రకృతిలో చిత్రీకరించడానికి సన్నాహాలు చేస్తున్నానని ఆదిత్య తెలిపారు.

# గురుకుల పాఠశాలలో వృధా నీరు రాకుండా చర్యలు

- మిషన్ భగీరథ సాంకేతిక లోపాలను సరిదిద్దుకోవాలి.. -అదనపు నీటిని వన్యప్రాణుల కోసం కేటాయించేందుకు ప్రణాళిక..
-షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" - కమ్మదనం గురుకుల పాఠశాలతో పాటు మిషన్ భగీరథ సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

మిషన్ భగీరథ వృధా నీటితో పాటు వర్షాలు పడ్డ సమయంలో వస్తున్న ప్రవాహంతో కమ్మదనం గురుకుల పాఠశాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అలా జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు వెంటనే తీసుకుంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" స్పష్టం చేశారు. ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యాలత తదితర విద్యార్థులు తమ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే శంకర్ వెంటనే స్పందించారు. మంగళవారం స్థానిక కమ్మదనం గురుకుల పాఠశాలను అలాగే భగీరథ వాటర్ ప్లాంట్ ను సందర్శించారు. మిషన్ భగీరథకు సరఫరా అవుతున్న నీటి విషయంలో సాంకేతిక లోపాలతో నీరు వృధాగా పాఠశాలల్లోకి వస్తుందని ఆ సమయంలో సిబ్బంది ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంతో నీరంతా గురుకుల పాఠశాలలోకి ప్రవేశిస్తుందని పాఠశాల ప్రిన్సిపల్ విద్యాలత తెలిపారు. అయితే అదే సమయంలో వర్షాలు పడ్డప్పుడు కూడా నీరు పాఠశాలల్లోకి చేరుతుండడంతో పాఠశాల క్రీడా ప్రాంగణంతో పాటు విద్యార్థుల తరగతి గదులలోకి కూడా నీరు చేరుతుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ వృధా నీరు రాకుండా తమ గురుకుల పాఠశాలలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ ను ప్రిన్సిపాల్ విద్యాలత వేడుకున్నారు.

## ప్రత్యామ్నాయ మార్గాలు చూద్దాం

గురుకుల పాఠశాలలో వర్షం నీటితో పాటు మిషన్ భగీరథ నీటి సమస్య పాఠశాల విద్యార్థులకు అనేక సమస్యలు ఏర్పడుతున్న విషయమై ఎమ్మెల్యే శంకర్ మిషన్ భగీరథ ఈఈ నాగేశ్వరరావు, డిఈ సందీప్, ఏఈ రూప తదితర అధికారులతో సంఘటన స్థలంలో పిలిచి మాట్లాడారు. ఈ సమస్యను అధిగమించాలని గురుకుల పాఠశాలకు వస్తున్న వృధా నీరు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల లోతట్టుగా ఉండటం వల్ల వర్షం నీరు వస్తుందని దీనిని మళ్లించేందుకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వన్యప్రాణులకు ఈ వృధా నీరు అవసరమయ్యేలా తాగడానికి ఈ నీరు జంతువులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ నీరు పాఠశాలకు రాకుండా ఇతర స్థలానికి మళ్ళించి అక్కడ ఒక నాలుగు ఎకరాల వరకు స్థలం చూసి ఆ నీటిని అందులో మళ్లించాలని అధికారులకు చెప్పారు. అయితే ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడతానని ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొని ఈ సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కమ్మదనం గురుకుల హెచ్ఎం విద్యాలత, మిషన్ భగీరథ ఈఈ నాగేశ్వరరావు, డిఈ సందీప్, ఏఈ రూప, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి,బాబర్ అలీ ఖాన్, కమ్మదనం ఎంపీటీసీ బొమ్మ అరుణ అంజయ్య గౌడ్,దేవగిరి నవీన్, లింగారెడ్డిగూడెం అశోక్, చందు,రాజు, రాఘవేందర్, శ్రీశైలం, యాదయ్య తదితరులు ఉన్నారు.

# బిసి స్టడీ సర్కిల్స్‌లో సివిల్ ప్రిలిమ్స్ ఆఫ్ లైన్ గ్రాండ్‌టెస్ట్‌ల నిర్వహణ




హైదరాబాద్ : తెలంగాణ బిసి స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 (ప్రిలిమ్స్) ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం 12 బిసి స్టడీ సర్కిల్స్‌లో యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) 2024 ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌లను హైదరాబాద్, సైదాబాద్‌లోని బిసి స్టడీ సర్కిల్ లో నిర్వహించనున్నట్లు స్టడీ సర్కిల్స్ డైరెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1, ఈ నెల 18, 20, 22, 24, 25, 27, 29, 31, జూన్ 1, 3 తేదీల్లో గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తుండగా యూపిఎస్‌పి సివిల్ స ర్వీసెస్ 2024 ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్ ఈ నెల 23, 26, 28, 30, జూన్ 2, 4, 6, 8, 10, 12 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రాండ్ టెస్ట్‌కు హాజరు కావడానికి ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను %షిష్.ంఎఫెర్బనఎఫిఅతీఎశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ 04024071178, 04027077929 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# మండలాలు, రెవెన్యూ డివిజన్లను క్రమబద్ధీకరణ చేయాలి..

## ఆ తర్వాత జిల్లాల ఏర్పాటు... సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాద్: ఏపీలో ఎవరు అధికారంలోకి వచ్చినా వాళ్లతో సఖ్యతగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతా పాజిటివ్ థింకింగ్ మాత్రమే.. నో నెగెటివ్ థింకింగ్ అని చెప్పారు. తన ప్రపంచం అంతా తెలంగాణనే అని అన్నారు. వంద సంవత్సరాలకు కావాల్సిన ప్రణాళిక అందించడమే తన లక్ష్యమని తెలిపారు. మండలాలు, రెవెన్యూ డివిజన్లను క్రమబద్ధీకరణ చేయాలని.. ఆ తర్వాత జిల్లాల ఏర్పాటు ఉంటుందని స్పష్టం చేశారు.

మాజీ సీఎం కేసీఆర్ ఇష్టానుసారంగా జిల్లాలు ఏర్పాటు చేశారని మండిపడ్డారు.కోటి జనాభా ఉన్న హైదరాబాద్‌కి, ఒక్క నియోజకవర్గం ఉన్న వనపర్తిని ఒక జిల్లాగా ఏర్పాటు చేశారని చెప్పారు. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అందుకే స్పెషల్‌గా పాలమూరు జిల్లా ఇరిగేషన్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికలు ముగిశాయని... ఇక తన దృష్టి అంతా పరిపాలన పైనే అని తెలిపారు. బీఆర్ఎస్ ఎలక్షన్ ఎలా చేసిందనే దానిని బట్టి రిజల్ట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు.ఎవరి ఓట్లు నేతలు తీసుకుంటే ఎలక్షన్ అంచనా వేయొచ్చని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ 20 వేల మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తం మీద 210 ఎంపీ సీట్లు కూడా దాటేలా లేదన్నారు. రేపటి నుంచి పరిపాలనపై పూర్తిగా దృష్టి పెడుతామన్నారు. ధాన్యం కొనుగోలు రుణమాఫీపై దృష్టి పెడతామని వివరించారు. స్కూళ్లు ఓపెన్ అవుతాయి కాబట్టి వాటిపై దృష్టి పెడుతామని అన్నారు. రుణమాఫీ కోసం ఎఫ్ఆర్బీఎం పరిధిలో లోన్ తీసుకుంటామని చెప్పారు. ఇక రాజకీయం ముగిసిందని.. రాష్ట్రంలో తన దృష్టి పూర్తిగా పరిపాలనపైనే పెడుతానని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు ఏం అనుకున్న తాను పట్టించుకొనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కూడా పూర్తిగా ఇవ్వలేదని ప్రతిపక్షాలు అన్నాయని.. ఇప్పుడు రైతు బంధు నిధులు వేశాక మా క్రెడిట్ అని చెబుతున్నారని అన్నారు.

అసెంబ్లీలో చర్చ చేసి ఏదైనా నిర్ణయం తీసుకుంటామని... లేదంటే అఖిలపక్షం పెడుతామని చెప్పారు. రేషన్ షాపుల్లో నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి పంచుతామని స్పష్టం చేశారు. సామాన్యులు కొనుగోలు చేసే 9 వస్తువులు రైతుల నుంచి కొనుగోలు చేసి ఇస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రజలకు ఇస్తామని మాటిచ్చారు. స్టేట్‌కు ఏం కావాలో వాటిని అమలు చేసేలా చూస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### మెట్రో అమ్మకంపై రేవంత్ ఏం అన్నారంటే..?



"ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే యూనివర్సిటీలకు కొత్త వీసీలను నియమిస్తాం. కరెంట్ విషయంలో కావాలనే కొందరు అధికారులు తప్పిదాలకు పాల్పడుతున్నారు. మాజీ మంత్రి హరీష్ రావు ఒక మెకానిజం ఏర్పాటు చేశాడు. ఎన్నికల్లో ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని చూశారు. కొన్ని గుర్తించాం కేసులు కూడా కొన్ని నమోదయ్యాయి.ప్రభుత్వం, విద్య, వైద్యం, వ్యవసాయంపై దృష్టి పెట్టాం. రేపటి నుంచి సచివాలయానికి వెళ్తా. తడిసిన ధాన్యం విషయంలో వెంటనే చర్యలు తీసుంటాం.ఆకస్మిక తనిఖీలు కూడా ఇక నుంచి ఉంటాయి. మూసీపై కన్సల్టెన్సీ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటాం. మాజీ సీఎం కేసీఆర్ మాదిరిగా మేధావి కాకపోవడం వల్ల మేం కన్సల్టెన్సీపై ఆధారపడుతున్నాం. మూసీని ఒక ఆదాయ వనరుగా వాడుకుంటాం. యూటీ అనేది స్టాప్ గ్యాప్ అది ముగిసిన అధ్యాయం. యూటీ అని ఎవరైనా ప్రచారం చేస్తే వాడంత తెలివి లేని వాడు ఇంకొకడు లేడు. వరంగల్‌ను హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తాం.వరంగల్లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తాం. గోదావరి జలాలను హుస్సేన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు రెగ్యులర్ గా వచ్చేలా చేస్తాం. ఫార్మా సిటీ లను విస్తరిస్తాం. ఒకే దగ్గర అన్ని ఫార్మా కంపెనీలు ఉంటే సిటీ విడిచి పెట్టి వెళ్లాల్సి వస్తుంది.కొన్ని కొన్ని ఉంటే వాటిని మెయింటెన్ చేయొచ్చు.కుప్పలాగా ఉంటే రూల్స్ పాటించరు.మెట్రోను ఎల్ అండ్ టీ సంస్థ అమ్ముకుంటే.. మేము చేసేది ఏం ఉంటుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ఎవరు ముఖ్యమంత్రి అయినా మంచి సంబంధాలే ఉంటాయి

## : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**మే 14 ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ఆంధ్రప్రదేశ్‌లో ఎవరు ముఖ్యమంత్రి అయినా వారితో సత్సంబంధాలే ఉంటాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎవరు అధికారంలోకి వచ్చినా ఇరు రాష్ట్రాల సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటామని వెల్లడించారు. మంగళవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు.

మల్లారెడ్డి గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా... కేసీఆర్‌కే దిక్కులేదు ఇక మల్లారెడ్డిని ఎవరు పట్టించుకుంటారని వ్యాఖ్యానించారు. ప్రయివేటు యూనివర్సిటీల్లో ఎవరు తప్పు చేసినా చర్యలు తప్పవన్నారు. హైదరాబాద్‌కు దీటుగా



వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్లలో వందేళ్ల విజన్ అందిస్తామన్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమని వ్యాఖ్యానించారు. సగం మంది కాంగ్రెస్‌లోకి, సగం మంది బీజేపీలోకి వెళతారన్నారు.

### కేటీఆర్ యూటీ వ్యాఖ్యపై స్పందించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కేటీఆర్, బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి స్పందించారు. యూటీ గురించి మాట్లాడే వారికి మెదడు తక్కువగా ఉన్నట్లేనని విమర్శించారు. యూటీ ఎప్పుడు చేస్తారు... ఎవరు చేస్తారు? కేంద్రపాలిత ప్రాంతమనే అంశమే లేదన్నారు. కేటీఆర్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. గతంలో హైదరాబాద్‌ను సెకండ్ క్యాపిటల్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారని గుర్తు చేశారు

# కాంగ్రెస్ 12 నుంచి 14 సీట్లు గెలుచుకుంటుంది

## : మల్లు భట్టివిక్రమార్క ధీమా

ప్రజావినికిడి,(హైదరాబాద్):
లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 12 నుంచి 14 సీట్లు గెలుచుకుంటుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడలో దత్తాత్రేయ దేవాలయం మూడో వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ... దత్తాత్రేయస్వామి దర్శనం చేసుకోవడంతో తన జన్మ ధన్యమైందన్నారు. ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతోందన్నారు. తెలంగాణలో అత్యధిక సీట్లు తమవే అన్నారు.

రాహుల్ గాంధీ చేసిన బస్సుయాత్ర, పాదయాత్రతో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమికి ప్రజలు ఓట్ల ద్వారా ఆదరణ చూపిస్తున్నారన్నారు. కొన్ని పార్టీలు అన్ని భావజాలాలను పక్కనపెట్టి ప్రజల్లో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడానికి చూశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు మాత్రం ఇండియా కూటమి వైపే మొగ్గు చూపారన్నారు.

# మోదీ హయాంలో 51.40 కోట్ల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు : స్కోచ్ నివేదిక

ప్రజావినికిడి,(హైదరాబాద్):
2014 నుంచి 2024 వరకు పదేళ్ల నరేంద్ర మోదీ పాలనలో 51.40 కోట్ల మందికి ఉపాధి లభించినట్లు స్కోచ్ సంస్థ 'మోదీ నోమిక్స్' పేరిట నివేదికను విడుదల చేసింది. మోదీ ప్రభుత్వం చేసిన వివిధ సంస్కరణలతో 19.79 కోట్ల మందికి ప్రత్యక్ష ఉపాధి... 31.61 కోట్ల మందికి ప్రభుత్వ పథకాల ద్వారా రుణ సదుపాయంతో పరోక్ష ఉపాధి లభించిందని ఈ నివేదిక పేర్కొంది. ఇందుకు సంబంధించిన కథనాన్ని 'తెలంగాణ బీజేపీ' ఎక్స్ (ట్విట్టర్) హ్యాండిల్ ట్వీట్ చేసింది. 2014 నుంచి ప్రతి ఏడాది... అంటే మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సగటున ఏడాదికి కనీసం 5.140 కోట్ల మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందినట్లు పేర్కొంది. ప్రభుత్వ సూక్ష్మ రుణాలు ఉపాధి అవకాశాలకు ఉపయోగపడుతున్నట్లు తెలిపింది. ఎంజీఎన్ఆర్ ఈజీఎస్, పీఎంజీఎస్‌వై, పీఎంఏవై-జీ, పీఎంఏవై-యూ, డీఏవై-ఎన్‌యూఎల్ఎం, ఆర్ఎస్ఈటీఐ, ఏబీఆర్‌వై, పీఎంఈజీపీ, ఎస్‌బీఎం-జీ, పీఎల్ఐ, పీఎం స్వనిధి వంటి 12 కేంద్ర పథకాలను కూడా ఈ నివేదిక రూపకల్పనలో పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపింది.

# అలా చేయకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆగస్టు సంక్షోభం తప్పదు

## :బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హెచ్చరిక

ప్రజావినికిడి,(హైదరాబాద్):
పంద్రాగస్టు లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారనీ, అది అమలు కాకుంటే ఆగస్టు సంక్షోభం తప్పదని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో మిగతా పార్టీల కంటే బీజేపీయే ఎక్కువ సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీపై ప్రజల్లో సానుకూలత ఉందని పేర్కొన్నారు. దేశాన్ని ముందుకు తీసుకువెళ్లే సత్తా మోదీకి మాత్రమే ఉందని ప్రజలు పూర్తిగా విశ్వసించారన్నారు.



### ఎన్ని బెదిరింపులు వచ్చినా బీజేపీ కార్యకర్తలు తగ్గలేదు: డీకే అరుణ




ఎన్ని బెదిరింపులు వచ్చినా బీజేపీ కార్యకర్తలు ఏమాత్రం వెనక్కి తగ్గలేదని మహబూబ్ నగర్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. తనను గెలిపించాలని ప్రజలు ముందే నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు. మోదీ అభివృద్ధి కార్యక్రమాలు చూసే తనకు ఓటు వేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న అనేక పథకాలు పేదలకు అందుతున్నాయని పేర్కొన్నారు. కార్యకర్తలను చాలామంది బెదిరించారని మండిపడ్డారు. కానీ వారు మాత్రం ఏమాత్రం తగ్గలేదన్నారు.

# మందుబాబులకు శుభవార్త... లివర్ ను కాపాడే నానో జెల్ ను ఆవిష్కరించిన సైంటిస్టులు

ప్రజావినికిడి,(హైదరాబాద్):
మద్యం అధికంగా తాగే వారిలో లివర్ (కాలేయం) దెబ్బతినడం చాలా కామన్ గా కనిపించే అంశం. ఒక్కసారి లివర్ దెబ్బతింటే, శరీరంలో అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. కానీ మందుబాబులు ఇలాంటి ఆరోగ్య హెచ్చరికలు పట్టించుకోకుండా, మితిమీరి మద్యం సేవించి పీకల మీదికి తెచ్చుకుంటారు. అలాంటి వారికి శాస్త్రవేత్తలు శుభవార్త చెప్పారు. మద్యం తాగినా ఆ ప్రభావం లివర్ పై పడకుండా కాపాడే ఓ జెల్ ను స్విట్జర్లాండ్ పరిశోధకులు ఆవిష్కరించారు. దీన్ని ఇంటాక్సికెంట్ జెల్ అని పిలుస్తారు. ఇది ఉదరంలో, పేగుల్లో ఒక పూతలా, రక్షణ కవచంలా ఏర్పడి, మద్యం ప్రభావాన్ని గణనీయంగా తగ్గిస్తుందట.

సాధారణంగా, మద్యం సేవించినప్పుడు ఆ మద్యం ఉదరంలోకి చేరి పేగుల్లోని మ్యూకస్ మెంబ్రేన్ పొర ద్వారా రక్తంలో కలుస్తుంది. రక్తంలో కలిసిన మద్యం కాలేయాన్ని చేరుకుంటుంది. అక్కడి హార్మోన్ లతో



జరిపే రసాయనిక చర్యలతో మద్యం కాస్తా ప్రమాదకరమైన ఎసిటాల్డిహైడ్ అనే విషపదార్థంగా మారుతుంది. ఇది తక్కువ సమయంలోనే లివర్ ను దెబ్బతీస్తుంది. అయితే, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తలు కనుగొన్న జెల్ ఎలా పనిచేస్తుందంటే...ఈ జెల్ ఉదరంలో, పేగుల్లో ఒక పొరలా ఏర్పడుతుంది. ఈ జెల్ లో నానో ప్రొటీన్ లు ఉంటాయి కాబట్టి జీర్ణం కావడానికి కొంత సమయం తీసుకుంటుంది. కాబట్టి, మద్యం పేగుల్లోకి వచ్చి రక్తంలో కలిసే ప్రక్రియను ఈ జెల్ ఆలస్యం చేస్తుంది. అంతేకాదు, మద్యం పేగుల్లోకి రాగానే ఈ జెల్ హైడ్రోజన్ పెరాక్సైడ్ ను విడుదల చేస్తుంది. ఈ హైడ్రోజెన్ పెరాక్సైడ్... మద్యంతో చర్య జరిపి హాని చేయని ఎసిటిక్ ఆసిడ్ లా మార్చేస్తుంది. దాంతో ఇది రక్తంలో కలిసి కాలేయాన్ని చేరినా దాని ప్రభావం పెద్దగా ఉండదు. ప్రస్తుతానికి దీన్ని ఎలుకలపై పరీక్షించి చూడగా సత్ఫలితాలు వచ్చాయి. ఈ నానో జెల్ లో గ్లూకోజ్, గోల్డ్ నానో పార్టికల్స్, వే ప్రొటీన్ నుంచి తయారయ్యే నానో ఫైబర్ అణువులు ఉంటాయి.

ఈ నానో జెల్ ను తయారుచేసిన శాస్త్రవేత్తల బృందానికి నాయకత్వం వహించి రఫేల్ మెజెంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసలు మద్యం తాగకుండా ఉండడమే మంచిదని అన్నారు. అయితే మద్యం తాగకుండా ఉండలేని వారి కోసమే ఈ జెల్ అని స్పష్టం చేశారు

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# నాకు ఆశీస్సులు అందించడానికి

## సునామీలా తరలి వచ్చారు

## : సీఎం జగన్

**మే 14 ప్రజావినికిడి:**
ఏపీలో నిన్నటి పోలింగ్ పై సీఎం జగన్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. నిన్న జరిగిన ఎన్నికల్లో మండుటెండను సైతం లెక్కచేయకుండా తనకు ఆశీస్సులు అందించేందుకు సునామీలా తరలి వచ్చారని పేర్కొన్నారు. "ఈ సందర్భంగా నా అవ్వాతాతలకు, నా అక్కచెల్లెమ్మలకు, నా అన్నదమ్ములకు, నా రైతన్నలకు, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీలకు, నా యువతీయువకులందరికీ పేరుపేరునా శిరసు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన వైసీపీ కోసం చెమటోడ్చి శ్రమించిన నా కార్యకర్తలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇప్పటివరకు సాగిన మన సుపరిపాలన మరింత మెరుగ్గా కొనసాగుతుందని హామీ ఇస్తున్నాను" అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.

# తిరుపతిలో చంద్రగిరి టీడీపీ అభ్యర్థి

# పులివర్తి నానిపై దాడి

- పద్మావతి వర్సిటీలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను సందర్శించిన నాని
- తిరిగి వస్తుండగా దాడి
- స్పృహతప్పి పడిపోయిన పులివర్తి నాని
- వర్సిటీ రోడ్డుపై బైఠాయించిన అనుచరులు

**మే 14 ప్రజావినికిడి:**
ఏపీలో పోలింగ్ ముగిశాక కూడా ఉద్రిక్తతలు చల్లారడం లేదు. చంద్రగిరి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై ఈ సాయంత్రం దాడి జరిగింది. పులివర్తి నాని ఇవాళ తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించేందుకు వెళ్లారు. అనంతరం, ఆయన తిరిగి వెళుతుండగా వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడినట్టు టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ఈ దాడిలో నాని భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. పులివర్తి నాని స్పృహతప్పి పడిపోయారు. దాడిలో ఆయన కారు ధ్వంసం అయింది. కాగా, దాడిని నిరసిస్తూ నాని, ఆయన అనుచరులు పద్మావతి వర్సిటీ రోడ్డుపై బైఠాయించారు. ఘటన జరిగి గంట అవుతున్నా పోలీసులు ఇప్పటివరకు రాలేదని అనుచరులు ఆరోపించారు.



దాదాపు 150 మంది వైసీపీ కార్యకర్తలు ఈ దాడిలో పాల్గొన్నారని తెలిపారు. వాళ్ల వద్ద కత్తులు, గొడ్డళ్లు, కర్రలు ఉన్నాయని పేర్కొన్నారు.




# ఏపీలో క్లీన్ స్వీప్ చేస్తున్నాం

## : వారణాసిలో పవన్ కల్యాణ్

**మే 14 ప్రజావినికిడి:**
జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇవాళ వారణాసిలో ప్రధాని నరేంద్ర మోదీ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ మీడియాతో మాట్లాడుతూ, ఏపీలో ఎన్డీయే కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే భాగస్వామిగా ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. వ్యక్తిగతంగా తాను మోదీని ఎంతో అభిమానిస్తానని, ఆయనంటే తనకు అపారమైన గౌరవం ఉందని పవన్ పేర్కొన్నారు. ప్రధాని మోదీతో తమ బంధం కొనసాగుతుందని, మరింత బలోపేతం అవుతుందని అన్నారు. 2014లోనూ తాము కూటమిగా నిలబడ్డామని, ప్రధాని మోదీ మూడోసారి కూడా ప్రధానమంత్రి కావడం ఖాయమని అభిప్రాయపడ్డారు.

# పెరిగిన పోలింగ్..

# నేతల్లో టెన్షన్.. ఓటరు కూల్..




**మే 14 ప్రజావినికిడి:**
ఏపీలో పోలింగ్ ముగిసింది. జనం తమ తీర్పును ఈవీఎంలలో బంధించారు. దీంతో రాజకీయ పార్టీలు, నేతల్లో టెన్షన్ కొనసాగుతుండగా.. ఓటరు మాత్రం కూల్ అయిపోయాడు. తాను ఎలాంటి తీర్పు ఇవ్వాలనుకున్నాడో పోలింగ్ బూత్‌కు వెళ్లి తన తీర్పును రిజర్వు చేసి వచ్చాడు. జూన్4న అసలు తీర్పు వెల్లడికానుంది. ఓటరు ఏ పార్టీని ఆదరించాడనేది మరో 20 రోజుల్లో తెలుస్తుంది. అప్పటివరకు నాయకుల్లో టెన్షన్ కొనసాగనుంది.
ఏపీలో పోలింగ్ ముగిసింది. జనం తమ తీర్పును ఈవీఎంలలో బంధించారు. దీంతో రాజకీయ పార్టీలు, నేతల్లో టెన్షన్ కొనసాగుతుండగా.. ఓటరు మాత్రం కూల్ అయిపోయాడు. తాను ఎలాంటి తీర్పు ఇవ్వాలనుకున్నాడో పోలింగ్ బూత్‌కు వెళ్లి తన తీర్పును రిజర్వు చేసి వచ్చాడు. జూన్4న అసలు తీర్పు వెల్లడికానుంది. ఓటరు ఏ పార్టీని ఆదరించాడనేది మరో 20 రోజుల్లో తెలుస్తుంది. అప్పటివరకు నాయకుల్లో టెన్షన్ కొనసాగనుంది. ఓటర్లు మాత్రం స్పష్టమైన తీర్పునిచ్చినట్లు పోలింగ్ సరళి చూస్తుంటే తెలుస్తుంది. ఓటరు నాడిని పట్టుకోవడం పోలింగ్ రోజు వరకు ఎవరి తరం కాలేదు. పోలింగ్ ముగిసిన తర్వాత కూడా ఓటరు ఎవరికి ఓటు వేసింది బహిరంగంగా చెప్పకపోయినప్పటికీ.. ఓటింగ్ సరళి చూసినప్పుడు మాత్రం ఓటరు తీర్పు స్పష్టంగానే ఉందన్న విషయాన్ని రాజకీయ పండితులు పసిగట్టినట్లు తెలుస్తోంది.
ఏ నియోజకవర్గంలో ఎవరికి ఓటు వేయాలో ఓటరు ముందే డిసైడ్ అయి పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన తీర్పును రిజర్వ్ చేశారనేది స్పష్టం. కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఓటరు తీర్పు విభిన్నంగానూ ఉండనుంది. పోలింగ్ ముందు రోజు వరకు ఓ పార్టీ అభ్యర్థి గెలుస్తారని అంచనా వేసినప్పటికీ.. పోలింగ్ తీరు ఆధారంగా ఆ నియోజకవర్గాల్లో ఫలితం తారుమారయ్యే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ ఫలితం మారడంలో డబ్బుల పంపిణీ కీలకంగా పనిచేసిందనే చర్చ లేకపోలేదు.

### ఆ స్థానాల్లో అంతా రివర్స్..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలో పోలింగ్‌కు 2 రోజుల ముందు వరకు ఓటరు నాడి ఓ రకంగా ఉండగా.. పోలింగ్ రోజు మాత్రం ఊహించిన దానికి భిన్నంగా ఓటింగ్ జరిగినట్లు తెలుస్తోంది. ఈనియోజకవర్గంలో పోల్ మేనేజ్‌మెంట్‌లో అధికారపార్టీ సక్సెస్ అయిందని.. ప్రత్యర్థి పార్టీ అనుకున్నంతగా పోల్ మేనేజ్‌మెంట్ చేయలేకపోయిందట. దీంతో ఇక్కడి ఫలితం ఎలా ఉంటుందనేది జూన్4న తేలనుంది. ఈ ఒక్కనియోజకవర్గమే కాకుండా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మరో రెండు నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉందనే చర్చ జరుగుతోంది. రాజమండ్రి సిటీలో రెండు ప్రధాన పార్టీ అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోరు ఉంటుందని అంతా భావించారు. కానీ ఆ నియోజకవర్గంలో వన్‌సైడ్ పోలింగ్ జరిగిందని.. అధికార పార్టీ అభ్యర్థి అనుకున్నంత పోటీ ఇవ్వలేకపోయారనే ప్రచారం ఉంది. మండపేట నియోజకవర్గంలో వైసీపీ, టీడీపీ మధ్య ప్రధాన గట్టిపోటి నడిచినప్పటికీ.. పోల్ మేనేజ్‌మెంట్‌లో అధికారపార్టీ ఫెయిల్ అయిందని, టీడీపీ అభ్యర్థి పోల్ మేనేజ్‌మెంట్ పకడ్బందీగా చేసుకోవడంతో ఇక్కడ అనుకున్నదానికంటే ఎక్కువ మెజార్టీతో సిట్టింగ్ ఎమ్మెల్యే గెలిచే అవకాశం ఉందనే చర్చ జరగుతోంది.

### నేతల్లో టెన్షన్..

పోలింగ్ ముగిసిన తర్వాత ఓటింగ్ సరళి ఆధారంగా వివిధ పార్టీల నేతలు, అభ్యర్థులు అంచనా వేయడం మొదలుపెట్టారు. పైకి తమకే మెజార్టీ సీట్లు వస్తాయని చెబుతున్నప్పటికీ.. అధికారపార్టీకి అనుకున్నంత పాజిటివిటీ లేదని, ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసినట్లు స్పష్టమైందని, దానికి సంకేతమే రాత్రి వేళ కూడా భారీ క్యూలైన్లో నిల్చుని ఓటు వేయడమని చాలామంది అంచనా వేస్తున్నారు. పోలింగ్ శాతం పెరగడం కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల తీర్పు ఉండే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు జనసేన ఓటు కలవడంతో కూటమికి విజయవకాశాలు ఎక్కువుగా ఉన్నాయని సంకేతాలు వెలువడటంతో అధికారపార్టీ నేతల్లో టెన్షన్ కొనసాగుతూనే ఉందట. మరోవైపు ఎన్డీయే కూటమి ఆశించినట్లు ఎమ్మెల్యే సీట్లలో భారీ అధిక్యం రానప్పటికీ విజయానికి కావాల్సిన సీట్లు వస్తాయని, కూటమికి 110 నుంచి 120 సీట్ల వరకు వచ్చే అవకాశం ఉన్నట్లు ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. టీడీపీ ముందుగా ఊహించినట్లుగా 150 నుంచి 160 సీట్లు రావడం కష్టమని, వృద్ధులు, మహిళల్లో ఎక్కువమంది అధికారపార్టీ వైపు మొగ్గుచూపారని దీంతో 50 నుంచి 60 సీట్ల వరకు వైసీపీ సాధించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఓటరు తీర్పు ఎలా ఉండబోతుందనేది జూన్4న తేలనుంది.

# ఓటమికి భయపడిన పిరికిపందలే

## పులివర్తి నానిపై దాడికి కారకులు: చంద్రబాబు

### ఈసీ, డీజీపీ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



**మే 14 ప్రజావినికిడి:**
చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై తిరుపతిలో వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడడం పట్ల టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో స్పందించారు. ఓటమికి భయపడిన పిరికిపందలే ఈ దాడికి కారకులు అని మండిపడ్డారు. తిరుపతిలో పులివర్తి నానిపై వైసీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఉన్న పద్మావతి మహిళా యూనివర్సిటీలో 150 మంది వైసీపీ రౌడీలు కత్తులు, రాడ్లతో స్వైరవిహారం చేస్తుంటే ఓటర్ల తీర్పుకు రక్షణ ఏది? అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.
"నిన్న పోలింగ్ రోజున కూడా హింసకు పాల్పడ్డారు. పోలింగ్ తర్వాత కూడా దాడులు చేస్తున్నారు. పోలింగ్ అనంతరం దాడులను నివారించడంలోనూ... ప్రజలకు, ప్రతిపక్ష నేతలకు భద్రత కల్పించడంలోనూ పోలీసులు విఫలం అవుతున్నారు" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. మరోవైపున మాచర్లలోనూ ఇప్పుడూ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని వెల్లడించారు. తాడిపత్రిలోనూ నిరాటంకంగా దాడులు జరుగుతున్నాయని, లా అండ్ ఆర్డర్ పరిరక్షణ విషయంలో పోలీసుల తీరు సరిగా లేదని విమర్శించారు. ఎన్నికల సంఘం, డీజీపీ, ఎస్పీలు దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.

# మంత్రి పొంగులేటి ఉన్న విమానంలో సాంకేతిక లోపం..

## గంటకుపైగా రన్‌వేపైనే



**మే 14 ప్రజావినికిడి:**
తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో అది రన్‌వేపైనే నిలిచిపోయింది. శంషాబాద్ విమానాశ్రయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి కొచ్చిన్ వెళ్లాల్సిన ఇండిగో విమానం టేకాఫ్‌కు సిద్ధమవుతుండగా సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో గంటకుపైగా రన్‌వేపైనే విమానం నిలిచిపోయింది.
దీంతో అందులో ఉన్న ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇక, మంత్రితోపాటు విమానంలో ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, జరే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, మొవ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

# చల్లటి కబురు చెప్పిన

## అమరావతి వాతావరణ శాఖ

**మే 14 ప్రజావినికిడి:**
ఈ వేసవిలో దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. వడగాలులు, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ సమయంలో వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. ఈ ఏడాది కాస్త ముందుగానే దేశంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని ప్రకటించింది. మరో ఐదు రోజుల్లో అంటే... ఈ నెల 19 కల్లా దక్షిణ అండమాన్, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని తెలిపింది. మరోవైపు దక్షిణ కర్ణాటక నుంచి వాయవ్య మధ్యప్రదేశ్ వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. దీని ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు వడగాలుల ప్రభావం ఉండదని వెల్లడించింది. కోనసీమ, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,



ఏలూరు, కృష్ణా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిన్న పలు జిల్లాల్లో వర్షం కురిసింది. ప్రకాశం జిల్లా బల్లిపల్లిలో అత్యధికంగా 79 మి.మీ. వర్షపాతం నమోదయింది. ఏలూరు జిల్లా జీలుగుమిల్లిలో 41.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదయింది.



# రజనీ కెరియర్లో ప్రత్యేకం .. 'వేట్టయాన్'!

%రజనీకాంత్ టైటిల్ పాత్రలో 'జై భీమ్' ఫేమ్ టీ.జే. జ్ఞానవేల్ దర్శకత్వంలో 'వేట్టయాన్' చిత్రం రూపొందుతోంది. పాన్ ఇండియా రేంజ్ లో ఎన్నో ప్రముఖ చిత్రాలను నిర్మిస్తున్న లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ మీద సుభాస్కరన్ భారీ ఎత్తున ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్, రానా .. రితికా సింగ్ .. మంజు వారియర్ వంటి భారీ తారాగణం నటిస్తోంది.తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ వచ్చింది. రజనీకాంత్ ఈ మూవీ షూటింగ్‌ను పూర్తిచేసుకున్నారు. తన పాత్రకు సంబంధించిన షూట్‌ను పూర్తిచేయడంతో చిత్రయూనిట్ ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ మేరకు నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సోషల్ మీడియాలో ట్వీట్ వేస్తూ ఈ విషయాన్ని ప్రకటించింది. యూనిట్ సభ్యులు అంతా కలిసి రజనీకాంత్‌కి గ్రాండ్‌గా వీడ్కోలు పలికారు.ఇప్పటికే ఈ సినిమా మీద అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయన్న సంగతి తెలిసిందే. 'వేట్టయాన్' మూవీని ఈ ఏడాది అక్టోబర్‌లో విడుదల చేయబోతున్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమా తప్పకుండా రజనీ కెరియర్లో ప్రత్యేకమైన స్థానంలో నిలుస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఎస్.ఆర్. కతీర్ ఐ.ఎస్.సి సినిమాటోగ్రఫర్‌గా, ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

# తెలుగమ్మాయి హాలీవుడ్ షో

సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సమంత చెల్లెలు పాత్రలో నటించి సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయిన తేజస్వి మదివాడ ఆ తర్వాత పలు తెలుగు సినిమాల్లో నటించి మెప్పించింది. తెలుగు అమ్మాయిలకు టాలీవుడ్ లో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రావు, అయినా కూడా ఇన్నాళ్లు ఈ అమ్మడు ఇండస్ట్రీలో కొనసాగుతూ వస్తుంది. డాన్స్ నేర్చుకుంటూ మాస్ కమ్యూనికేషన్స్ అండ్ జర్నలిజంలో డిగ్రీ చేస్తున్న సమయంలో తేజస్వి కి సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో ఛాన్స్ వచ్చింది. ఆ సినిమా విడుదల తర్వాత హీరోయిన్ గా మరియు ఇతర పాత్రల్లో వరుసగా ఆఫర్లు వచ్చాయి. %ూశ్రీంశీ =ఝ౦% – హీరో డైరెక్టర్ రెమ్యునరేషన్ 300 కోట్లు దాటేలా ఉంది వర్మ సినిమా ఐస్ క్రీమ్ ద్వారా ఈమె పాపులారిటీ మరింత పెరిగింది. హీరోయిన్ గా తేజస్వి మదివాడ పలు సినిమాల్లో నటించినప్పటికి అవి పరిమిత బడ్జెట్ సినిమాలు అవ్వడంతో పాటు అన్ని వర్గాల దృష్టిని ఆకర్షించడంలో విఫలం అయ్యాయి. దాంతో ఆఫర్ల కోసం ఈ అమ్మడు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సినిమాల్లో అప్పుడప్పుడు కనిపించినా కూడా సోషల్ మీడియా ద్వారా ఈ అమ్మడు రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంది. అలరించే ముద్దుగుమ్మ తేజస్వి మదివాడ ఫోటోలు మరోసారి నెట్టింట వైరల్ అయ్యాయి. ఈసారి తేజస్వి ఆరంజ్ కలర్ ఔట్ ఫిట్ ఫిట్ లో క్లీ వేజ్ షో తో మతి పోగొట్టింది. ఈ స్థాయి స్కిన్ షో చేసినా కూడా తేజస్వికి దక్కాల్సిన ఆఫర్లు, రావాల్సిన గుర్తింపు రాలేదు అంటూ కొందరు నెటిజన్స్ ఈ అమ్మడికి మద్దతుగా కామెంట్స్ చేస్తున్నారు.




# మంచు విష్ణు 'కన్నప్ప' టీజర్ విడుదలకు ముహూర్తం ఖరారు

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' చిత్రం శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. తాజాగా ఈ చిత్రం సెట్స్ పైకి ప్రభాస్ కూడా అడుగుపెట్టారు. కాగా, కన్నప్ప నుంచి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీజర్ విడుదలకు ముహూర్తం ఫిక్సయింది.

ప్రఖ్యాత కేన్స్ ఫిలిం పెస్టివల్ లో మే 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు కన్నప్ప టీజర్ ను లాంచ్ చేస్తున్నామని మంచు విష్ణు వెల్లడించారు. కన్నప్ప ప్రపంచంలోని విశేషాలను ఓ గ్లింప్స్ రూపంలో ప్రేక్షకులకు అందించడానికి ఉవ్విళ్లూరుతున్నామని తెలిపారు. అవా ఎంటర్టయిన్ మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై తెరకెక్కుతున్న కన్నప్ప చిత్రానికి ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకుడు. ఇందులో మోహన్ బాబు, శరత్ కుమార్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ తదితరులు కీలకపాత్రల్లో కనిపించనున్నారు.




# 11 ఏళ్ల వివాహ బంధానికి సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ స్వస్తి

సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్ కుమార్, గాయని సైంధవి తమ 11 ఏళ్ల వివాహ బంధానికి స్వస్తి పలికారు. తాజాగా ఈ జంట విడాకులు తీసుకుంది. ఈ మేరకు వారు సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంతో ఆలోచించి చివరికి విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు వారు ప్రకటించారు. కాగా, ప్రకాశ్, సైంధవి 2013లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి కూతురు అన్వీ ఉంది. "ఎంతో ఆలోచించి సైంధవి, నేను 11 ఏళ్ల వివాహ బంధానికి వీడ్కోలు చెప్పాలని నిర్ణయించుకున్నాం. మానసిక ప్రశాంతత, ఇద్దరి జీవితాల్లో మెరుగుకోసం ఒకరికొకరం పరస్పర గౌరవంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈ నిర్ణయం ఇద్దరికీ మంచిదని నమ్ముతున్నాం. మా నిర్ణయాన్ని మీడియా మిత్రులు, అభిమానులు అర్థం చేసుకుంటారని అనుకుంటున్నాం. మా ప్రైవసీని గౌరవిస్తారని ఆశిస్తున్నాం" అని తమ ప్రకటనలో పేర్కొన్నారు.అస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ మేనల్లుడు అయిన జీవీ ప్రకాశ్ కుమార్ తమిళ్‌తో పాటు తెలుగులో పలు హిట్ చిత్రాలకు మ్యూజిక్ అందించారు. 'అసురన్', 'సురరై పోట్రు' (ఆకాశమే నీ హద్దు), 'యుగానికి ఒక్కడు', 'రాజా రాణి' వంటి తమిళ సినిమాలకు బాణీలు అందించారు. అలాగే తెలుగులో 'డార్లింగ్', 'ఉల్లాసంగా ఉత్సాహంగా', 'ఒంగోలు గిత్త', 'జెండాపై కపిరాజు', 'ఎందుకంటే ప్రేమంటా', 'రాజాధిరాజా' చిత్రాలకు సంగీతం అందించారు. ఇక హీరోగా 15 మూవీలలో నటించారు.



# ఆయన వల్లే డిప్రెషన్ నుంచి బయటపడ్డా: ఉపాసన



తాను డిప్రెషన్ నుంచి బయటపడటానికి భర్త రామ్ చరణ్ సాయం చేసినట్లు ఉపాసన కొణిదెల చెప్పారు. డెలివరీ తర్వాత ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నట్లు ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తల్లి కావడమన్నది ప్రతి మహిళకు అద్భుతమైన ప్రయాణమన్నారు. చాలా మందిలాగే డెలివరీ తర్వాత తాను తీవ్ర ఒత్తిడికి లోనయ్యానని, ఆ సమయంలో చరణ్ బెస్ట్ థెరపిస్ట్‌లా వ్యవహరించారని ఆమె పేర్కొన్నారు. ఇక క్లీంకారకు జన్మనిచ్చాక తన జీవితం ఎంతో మారిందని తెలిపారు. "తల్లి కావడమన్నది ప్రతి మహిళకు అద్భుతమైన ప్రయాణం. కానీ అది ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. ప్రసవానంతర డిప్రెషన్‌ను తక్కువగా అంచనా వేయలేం. అవసరమనుకుంటే నిపుణులను సంప్రదించి దాని నుంచి బయటపడాలి. చాలా మందిలాగే నేనూ డెలివరీ తర్వాత తీవ్ర ఒత్తిడికి లోనయ్యాను. అప్పుడు రాంచరణ్ నాకు ఎంతో అండగా నిలిచాడు. నాతో పాటు మా పుట్టింటికి వచ్చాడు. కూతురు క్లీంకార విషయంలో కూడా ఎంతో శ్రద్ధ వహిస్తాడు. క్లీంకార ఎన్నో విషయాల్లో తన తండ్రిని తలపిస్తుంది" అని ఉపాసన చెప్పుకొచ్చారు. పిల్లల పెంపకంలో తనకెప్పుడూ సాయం చేసే భర్త ఉన్నందుకు హ్యాపీగా ఉన్నట్లు ఉపాసన తెలిపారు.

# 'ఆహా' వేదికపైకి 'షరతులు వర్తిస్తాయి' సినిమా!

'ఆహా' ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి చకచకా కొత్త సినిమాలు వస్తున్నాయి. రీసెంటుగా 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అనే సినిమా ఈ ఫ్లాట్ ఫామ్ ద్వారానే పలకరించింది. ఇక ఇప్పుడు మరో సినిమా ఈ వేదికపైకి రానుంది. ఆ సినిమా పేరే 'షరతులు వర్తిస్తాయి'. చైతన్యరావు – భూమి శెట్టి జంటగా నటించిన ఈ సినిమాకి కుమారస్వామి దర్శకత్వం వహించాడు. ఈ సినిమా మార్చి 15వ తేదీన థియేటర్లకు వచ్చింది. ఈ సినిమాకి పెద్దగా పబ్లిసిటీ లేదు. అందుకు తగినట్టుగానే, ఆడియన్స్ నుంచి ఆశించిన స్థాయిలో రెస్పాన్స్ రాలేదు. శ్రీలత – సామల నాగార్జున నిర్మించిన ఈ సినిమాకి, అరుణ్ చిలువేరు సంగీతాన్ని అందించాడు. అలాంటి ఈ సినిమా ఈ నెల 18వ తేదీ నుంచి 'ఆహా'లో స్ట్రీమింగ్ కానుంది.ఈ సినిమాలో కథానాయకుడు ఒక చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగం చేస్తుంటాడు. తన కుటుంబానికి ఆ ఉద్యోగమే ఆధారం. హీరోయిన్ తో అతను రిలేషన్ షిప్ లో ఉంటాడు. తాపీగా జీవితం సాగిపోతుందని అనుకుంటున్న తరుణంలో, మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసం బారిన పడతాడు. అందులో నుంచి ఎలా బయటపడతాడు అనేదే కథ.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613